APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ యాదగిరి సత్తయ్య

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 12- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 18 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## ఓట్ చోరీపై అణుబాంబు లాంటి ఆధారాలు

- పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్

**లక్నో- నీలగిరివార్త :**
ఓట్‌చోరీపై త్వరలో అణుబాంబు లాంటిఆధారాలు వెల్లడిస్తానని లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలు వెల్లడించానని, భవిష్యత్తులో హైడ్రోజన్

మిగతా 2వ పేజీలో..



## జూబ్లీహిల్స్ పోటీలో లేను

- దానం నాగేందర్ స్పష్టీకరణ

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శ్ నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణక్ష్మి, షాదీ


మిగతా 2వ పేజీలో..

# మళ్లీ ఫుల్లు వాన!

ఉరుములు, పిడుగులు | హోరు వర్షం | రోడ్లు జలమయం.. వణికిన జనం..

- తెలంగాణలో మళ్లీ మొదలైన వర్షం
- పలు ప్రాంతాల్లో జోరుగా వానలు
- మెదక్‌లో మరోమారు వర్ష భీభత్సం
- భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం
- హైదరాబాద్‌లో కుండపోతగా వాన
- విజయవాడ హైవేపై ట్రాఫిక్ జామ్





**నీలగిరివార్త - తెలంగాణ ప్రతినిధి :**
వాన మళ్లీ వచ్చింది. గురువారం సాయంత్రం ఉన్నట్టుండి ఒక్కసారిగా మేఘాలు గర్జించాయి. తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల ఎడతెరిపి లేకుండా వానలు కురిశాయి. మెదక్‌లో గత వరద తడి ఆరకముందే మరోసారి వర్షం భీభత్సం సృష్టించింది. వరద నీరు మెదక్ పట్టణాన్ని ముంచేసింది. హైదరాబాద్‌లోనూ వర్షం కుంభ వృష్టిగా కురిసింది. పలు ప్రాంతాలు నీట మునిగాయి. విజయవాడ హైవేపై ట్రాఫిక్ నిలిచిపోయింది. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకువెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం నుంచి జిలాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. నాన్‌స్టాప్‌గా కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ

మిగతా 2వ పేజీలో..



## అలర్ట్!

- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

2 లో..



## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహారాష్ట్ర గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

2 లో..

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## కేటీఆర్‌కు మరో ప్రపంచ స్థాయిలో అరుదైన అంతర్జాతీయ గౌరవం

- పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన పాలనకు గ్రీన్ లీడర్‌షిప్‌అవార్డు
- సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో అవార్డు ప్రదానం



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**
తెలంగాణ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన పాలన, నగరాల్లో హరిత వనరుల అభివృద్ధి కోసం కేటీఆర్ చేసిన వినూత్న కార్యక్రమాలకు గాను ఆయనకు గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు లభించింది. సెప్టెంబర్ 24న న్యూయార్క్‌లో జరగనున్న 9వఎన్‌వైఎస్ గ్రీన్‌స్కూల్

మిగతా 2వ పేజీలో..

## సాదా బైనామా భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త

- సాదాబైనామాల క్రమబద్ధీరణకు నోటిఫికేషన్ జారీ!
- తొమ్మిది లక్షల మంది తెలంగాణ రైతులకు ఊరట!
- రీ సర్వే చేపట్టి రికార్డుల్ని డిజిటలైజ్ చేస్తేనే భూసమస్యల పరిష్కారం!
- రెవెన్యూ శాఖలో కీలకమైన భూ దస్త్రాల నిర్వహణ అస్థవ్యస్థం?
- నిజాం నాటి హైదరాబాద్ రాజ్యంలో వందేళ్లనాటి కాగితాలు?
- వందేళ్ల నాటి భూ సర్వే కాగితాలే నేటికీ దిక్కు?




**చెన్నూరి అన్వేషి - (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో సాదా బైనామా భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సాదా బైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణ కోసం

మిగతా 2వ పేజీలో..




## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

- బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్
- వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు

2 లో..



## పదిమంది మావోల మృతి

- ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

2 లో..

## నాడు అల్లు అర్జున్ చేస్తే తప్పయింది నేడు సీఎం రేవంత్ చేస్తే తప్పుకాదా?

- మన వ్యవస్థలో ఉన్న దరిద్రం ఆ కొంత మందికి మాత్రమే ఆ హక్కు?
- వేరొకరు ఆ పనిచేస్తేవిమర్శించడానికి ప్రతి నోరూ లేస్తుంది.
- కొన్ని నెలల క్రితం పుష్ప రెండవ భాగం విడుదల తొక్కిసలాట మహిళ మృతి!
- నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ప్రస్తావన?
- అప్పట్లో అనేక ఆరోపణల వెల్లువ హీరో అల్లు అర్జున్ కూడా జైలుకు?
- గణేష్ నిమజ్జనం రోజున కాన్వాయ్ ఎస్కార్ట్ లేకుండా రావటం?
- ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం వద్ద రేవంత్ చేసింది తప్పు కాదా?
- సీఎం హెూదాలో ఉంటే ఎలాగైనా రావచ్చా? ఏమైనా చేయొచ్చా?
- ఇప్పుడు ఇవే ప్రశ్నలు అల్లు అర్జున్ అభిమానుల్ని వేధిస్తున్న పరిస్థితి?
- వీటికి ప్రభుత్వం వద్ద సమాధానం ఉందా?రాజకీయ పరిశీలకుల ప్రశ్న?



**చెన్నూరి అన్వేషి - (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**
మన వ్యవస్థలో ఉన్న దరిద్రం ఏంటంటే కొన్ని పనులు కొంతమంది మాత్రమే చేయాలి. ఆ కొంతమందికి మాత్రమే ఆ హక్కు ఉంటుంది. మిగతావారు ఆ పని చేస్తే విమర్శించడానికి ప్రతి నోరూ లేస్తుంది. ప్రతి చెయ్యి రాయి విసరడానికి సిద్ధమవుతోంది. ఇక మీడియా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎంత మురికి కుమ్మ రించాలో అంత మురికి కుమ్మరిస్తుంది. ఆ తర్వాత కడుక్కోవడం నీ కర్మ రా బాబూ! అంటూ వదిలేస్తుంది.కొన్ని నెలల క్రితం పుష్ప రెండవ భాగం విడుదల సరిగ్గా కొన్ని నెలల క్రితం పుష్ప రెండవ భాగం విడుదలైంది. సుదీర్ఘకాలం చిత్రీ కరణ జరుపుకున్న ఈ సినిమా భారీ

మిగతా 2వ పేజీలో..

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభు త్వం పూర్తి సహాయ సహ కారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంత మైన రవాణా సదుపాయాలు అందించ టంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాల న్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభి వృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్

మిగతా 2వ పేజీలో..

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసం ఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ,

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో ఉగ్రవాద లింకులు

- యువకుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు
- దేశవ్యాప్తంగా ఉగ్రవాద లింకులపై ఫోకస్
- డానిష్‌ను విచారిస్తున్న క్రమంలోనే బోధన్‌లో యామన్ పేరు బహిర్గతం
- ఐఎస్ఐఎస్ ఉగ్రవాది డానిష్‌తో యామన్ మాట్లాడినట్లు నిర్ధారణ



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**
దేశవ్యాప్తంగా ఉగ్రవాద లింకులపై అధికారులు ఫోకస్ పెట్టారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఉగ్రవాదులతో సంబంధం ఉన్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే తెలంగాణలో ఉగ్రవాద లింకులు ఉన్న సమాచారం కలకలం రేపింది. నిజామాబాద్‌జిల్లా బోధన్ పట్టణంలో అనుమానిత ప్రాంతాల్లో బుధవారం ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బోధన్ పట్టణానికి చెందిన ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎడపల్లి పోలీస్‌స్టేషన్లో

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త

శుక్రవారం
12- 09- 2025



## మేడిపల్లి పాపయ్యకు కొప్పుల ఈశ్వర్ నివాళులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** మేడిపల్లి పాపయ్య మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందరు. పాపయ్య మృతి విషయం తెలుసుకున్న కొప్పుల ఈశ్వర్ గురువారం జమ్మికుంట మండలం రామన్నపల్లికి వెళ్ళి సంపత్ కుటుంబ సభ్యులను కోల్ బెల్ట్ కార్మిక సంఘాల నాయకులతో కలిసి పరామర్శించారు. ముందుగా పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాపయ్య మృతి తనను ఎంతగానో కలచివేసిందని అన్నారు. పాపయ్య సింగరేణిలో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించారని వృద్ధాప్యంలో వయసుతో సంబంధం లేకుండా నడకలో బాటసారులతో పోటీ పడేవారు అని ఎంతో ఆరోగ్యంగా ఉండే పాపయ్య హఠాత్తుగా మృతి చెందటం నమ్మశక్యంగా లేదని అన్నారు. పాపయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పెద్దయిన ఆత్మ శాంతించాలని భగవంతుని ప్రార్థించారు. పాపయ్య మృతి మేడిపల్లి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. కొప్పుల ఈశ్వర్ వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

## సాదా బైనామా భూములున్న రైతులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు (జీఓ ఎంఎస్ నెంబర్ 106) జారీ చేసింది. సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించిన విషయం తెలిసిందే. 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదెకరాల లోపు వ్యవసాయ భూముల సాదా బైనామాలను క్రమబద్ధీకరించేందుకు ఆన్ లైన్ లోదరఖాస్తుల్నిఆహ్వానిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీఅయ్యాయి. సాదా బైనామాలపై ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ జీఓ నెంబర్ 106 పేరుతో ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సాదా బైనామా క్రమబద్ధీకరణ కోసం 9.89 లక్షల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.సుమారు 11 లక్షల ఎకరాలకు 13 బీ ప్రొసీడింగ్స్ జారీ అయ్యే అవకాశం ఉంది. ఐదు ఎకరాల వరకు ఎలాంటి ఫీజులు లేకుండా, అంతకు మించి ఉన్న భూములకు ఫీజులు వసూలు చేయనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. తెలంగాణ భూ భారతి యాక్ట్ 2025 ప్రకారం 2020 అక్టోబర్ 10 నుంచి 2020 నవంబర్ 10 వరకు అందిన సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేయనున్నారు.

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి..

రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజె క్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చిం చారు. సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రె టరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తా నియా పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీ దుగా బందరుపోర్టు వరకు గ్రీన్ఫీల్డ్ హైవేతోపాటు అనుసంధా నంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

## సీఎం రేవంత్ చేస్తే తప్పుకాదా?

మొదటిపేజీ తరువాయి..

అంచనాలతో విడుదలైంది. ఈ సినిమా ముం దస్తు షోకు హైదరాబాదులోని సంధ్య థియేటర్కు ఒక కుటుంబం వెళ్ళింది. విపరీతమైన అభిమానులు రావడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఆ ప్రమా దంలో రేవతి అనే ఒక మహిళ చనిపో యింది.ఆమె కుమారుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ఆసుపత్రి నుంచి కోల్కున్నప్పటికీ ఇంకా అతడు పూర్తిస్థాయిలో ఆరోగ్యాన్ని సాధించలేకపోయాడు. పుష్ప చిత్రంలో కథానాయకుడు సినిమా థియేటర్ వద్దకు రావడం వల్లే ఈ దారుణం జరిగిందని బహిరంగంగా ప్రదర్శన చేయడం వల్లే ఇంతటి ఘోరం జరిగిందని అప్పట్లో ఆరో పణలు వినిపించాయి.అల్లు అర్జున్ కూడా ఒకరోజు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. అల్లు అర్జున్ థియేటర్ వద్దకు రావడా నికి తప్పుపట్టిన ముఖ్య మంత్రి రేవంత్ ఇటీవల హైదరాబాదులో ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం జరు గుతుంటే ఎటువంటి కాన్వాయ్ ఎస్కార్ట్ లేకుండా వచ్చారు. ఆయన రావడమే ఆలస్యం జనం విపరీతంగా పోగయ్యారు. దీంతో అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భక్తులు కూడా ఇబ్బంది పడ్డారు. అధికా రులు ట్రాఫిక్ నియంత్రణను పక్కనపెట్టి ముఖ్యమంత్రికి బందోబస్తు చేయాల్సి వచ్చింది. వాస్తవానికి అల్లు అర్జున్ కూడా పుష్ప సినిమా విడుదలప్పుడు ఇలానే వచ్చారు. అప్పుడు ఆయన అలా రావ డాన్ని ముఖ్యమంత్రి తప్పు పట్టారు. అంటే ముఖ్యమంత్రి హోదాలో ఉంటే ఎలాగైనా రావచ్చా? ఏమైనా చేయొచ్చా? ప్రజలు ఇబ్బంది పడుతున్న పర్వాలేదా? ఇప్పుడు ఇవే ప్రశ్నలను అల్లు అర్జున్ అభిమానులు వేస్తున్నారు. మరి వీటికి ప్రభుత్వం వద్ద సమాధానం ఉందా? అని రాజకీయ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

మొదటిపేజీ తరువాయి..

జిల్లా కలె క్టర్ హరిచందన దాసరితో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్11వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్నోయి తెగకుచెందిన 360మంది కేజ్రి చెట్లు రక్షించుటకు ప్రాణత్యాగం చేసారని మంత్రి తెలిపారు.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహారాష్ట్ర గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించ నున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర వివిపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు– పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ



మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తం గా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బం ది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజ లను ముందస్తు చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొ న్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని సీఎం సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వ ర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదు ర్కొంటున్నారు. హయత్ నగర్‌లో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షపాతం నమో దైంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాలమేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## మళ్లీ ఫుల్లు వాన!

మొదటిపేజీ తరువాయి..

వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలుజిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొము రం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్,రాజన్న సిరి సిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్ది పేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చ రికలు జారీచేసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**హైదరాబాద్‌లో కుండపోత..**

రాజధాని నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. నగరం లోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జల మయం అయ్యా యి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి,తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.పలుచోట్ల డ్రైనేజీలు పొంగి పొర్లాయి. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు.

**మెదక్ పట్టణంలో భీభత్సం**

మెదక్ పట్టణంలో వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. మళ్లీ వాన పడడంతో పట్టణ వాసులు ఆందోళనకు గుర య్యారు. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధి లోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్–హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్షం దంచికొట్టింది. హనుమకొండ, కాజీపేట, పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి, లింగాలఘనపూర్, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షానికి లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలుజిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొము రం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్,రాజన్న సిరి సిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్ది పేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చ రికలు జారీచేసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.


## తెలంగాణలో ఉగ్రవాద లింకులు

మొదటిపేజీ తరువాయి..

విచారణ జరిపారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టి కస్టడీకి తీసుకుని తమ వెంట తీసుకెళ్లారు. అయితే బోధన్ ఉగ్రవాద లింకుల కేసులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. బోధన్‌కు చెందిన యామన్ బీ–ఫార్మసీ చదువుతున్నట్లు సమాచారం. యామన్ ఇటీవల ఝార?ండ్ లో అరెస్ట్ చేసిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది డానిష్‌తో యామన్ చాటింగ్, వీడియో కాల్ మాట్లాడినట్లు నిర్ధారించారు. ఇతర దేశస్తులతోనూ యామన్ మాట్లాడినట్టు గుర్తించారు. కృష్ణజింకను చంపిన కేసులో యామన్ తండ్రి నిందితుడిగా ఉన్నాడు.డానిష్‌ను విచారిస్తున్న క్రమంలోనే బోధన్ యువకుడి పేరు బహిర్గతమైనట్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో డానిష్ ఇచ్చిన సమాచారంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్ రాష్ట్రాల్లో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా అంతకుముందు కూడా బోధన్ లో ఉగ్రలింకులు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే! దీంతో ఒక్కసారిగా కలకలం రేపింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ యాదగిరి సత్తయ్య



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఎం.ఎస్ అధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ సింగరేణి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులు లేక నిరుద్యోగం, పేదరికం విలయతాండవం చేస్తుందని తద్వారా ప్రజలు బ్రతుకుదేరువు కోసం వలసలు మొదలయ్యాయని అన్నారు. సింగరేణిలో నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్మికుల సంక్షేమానికి చొరవ తీసుకోవాలని వైద్య సదుపాయాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. భారత్ రాష్ట్ర సమితి అలియాస్ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం సింగరేణి సంస్థ నిధులను తేరగా వాడుకుందని అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సైతం మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన 42,739 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని తద్వారా సింగరేణి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చెందుతుందని అన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాల వాటాలో నాలుబై శాతం కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలో అమలవుతున్న ప్రయోజకులను సింగరేణిలో అమలు చేయాలని ఆదాయపు పన్ను రియంబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో రోజురోజుకు రాజకీయ జోక్యం పెరిగిపోయిందని స్వతంత్రంగా నడిచే సంస్థలో రాజకీయ ఉండరాదని, పారిశ్రామిక చట్టాల ప్రకారం కార్మిక సంఘాలకు ప్రాతినిధ్య సంఘులకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్మికుల హక్కులను కాలరాసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాలని డిమాండ్ చేశారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా కాలుష్యం నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కార్మికుల సొంతింటి కల సహకారం కోసం భూమి, వడ్డీ లేని యాభై లక్షల రూపాయల బ్యాంకు రుణం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, కారంపూడి శ్రీనివాసరాజు, చెట్టు వీరన్న, ఊరకొండ తిరుపతి, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు, సప్పిడి నరేష్, రవి సాగర్, పోతులూరి రాజేందర్, ఉగాది రాములు, శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు నల్ల సంగీత, వసంత, కమల, లక్ష్మి, కమల విజయ, మంద నాగమణి, ఆరుముళ్ళ లక్ష్మి, వేల్పుల దేవమ్మ, పుల్యాల ధనలక్ష్మి, సోకాసి సత్తక్క, బొంతల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

**పదిమంది మావోల మృతి**



**ఖమ్మం- నీలగిరివార్త :** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు– చేసు కున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ– సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ పోటీలో లేను

మొదటిపేజీ తరువాయి..

ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్య మని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ– చేయనున్నట్లు– వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## కేటీఆర్‌కు అంతర్జాతీయ గౌరవం

మొదటిపేజీ తరువాయి..

కాన్ఫరెన్స్‌లో అతనికి ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేస్తారు.హైదరాబాద్‌కు హరిత చైతన్యంకేటీఆర్ మున్సిపల్ పరిపాలన, పంచాయతీరాజ్ శాఖలకు మంత్రి పదవిలో ఉన్న సమయంలో హరిత హారం కార్యక్రమానికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ కృషి ఫలితంగానే రాష్ట్రంలోని పచ్చదనం 24% నుండి 33% వరకు పెరిగింది. హైదరాబాద్ నగరంలోనే కాకుండా పట్టణాలు, గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పార్కులు ఏర్పాటు చేయడం, చెట్ల సంరక్షణపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టి పర్యావరణ పరిరక్షణలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపారు.ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ కేటీఆర్ నాయకత్వంలో అమలైన పర్యావరణ విధానాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టాయి.

## బిసి బిల్లుపై అసత్య వార్తలు

- బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్
- వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలి పారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరిం చారు. అయితే.. గత కొన్ని గంట లుగా.. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచా యతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తి వేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి.

## ఓట్ చోరీపై అణుబాంబు లాంటి ఆధారాలు

మొదటిపేజీ తరువాయి..

బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానన్నారు. తన నియోజకవర్గం రాయిబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరి యు పర్యవేక్షణ కమిటీ (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐఆర్ గురించి మాట్లాడారు. మహా రాష్ట్ర, కర్ణాటక, హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా, వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్స్‌ప్లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యా ప్తంగా వినిపిస్తోందని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
12.09.2025


# ఎట్టకేలకు పశు వైద్య మందుల పంపిణీ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేక పాడి రైతులు మరియూ సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఎదురు చూస్తుండగా గత వారం పశు వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలకు పంపిణీ అయినాయి.హైదరాబాద్ లోని డైరెక్టర్ కార్యాలయం నుండే మందుల ఆర్డర్స్ ఇవ్వగా అన్ని జిల్లాకార్యాలయాలకు మందులు పంపిణీ చేయబడినాయి.సీజనల్ వ్యాధులకు సంబందించిన అన్ని రకాల టీకాలు వర్షాకాల ప్రారంభం నుండే అందుబాటులో ఉండగా గొర్రెమేకలలో చిటుకు వ్యాధి, అమ్మతల్లి రోగం, బ్లూటంగ్ సొల్లు రోగం మరియు పి పి ఆర్ వ్యాధి నివారణ టీకాలు,ఆవు గేదెలలో జబ్బవాపు గుండె వాపు రోగాలు గాలికుంటూ వ్యాధి మరియూ ఎల్ ఎస్ డి చర్మ ముద్ద వైరల్ రోగ నివారణ టీకాలు వేయడం జరిగింది.గతంలో మాదిరిగానే త్వరలో అన్ని గొర్రె మేకలకు నట్టల మందులు కూడా సప్లై అవబోతున్నట్లు హెడ్ ఆఫీసు నుండి సంకేతాలు అందాయి.75% సబ్సిడీ పై గడ్డివిత్తనాల కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయి.సిబ్బంది కొరతా చాలా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న సెంటర్స్ కు ప్రక్క సెంటరు నుండి ఇంచార్జి డిప్యూటేషన్ పద్దతి ద్వారా జిల్లాలోని అన్ని సెంటర్స్ నుండి పశువైద్య సేవలు అందించడానికి సాయశక్తులా కృషి చేస్తున్నామని జిల్లా పశు వైద్య అధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియచేశారు

# సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించని 76 మంది థియరీ అభ్యర్థులు, 92 మంది ప్లాటింగ్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పరీక్షలు నిర్వహణలో ఎటువంటి కాపీయింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకురావాలని ఆయన సూచించారు.పరీక్ష రోజున నిరంతర విద్యుత్తు ఉండేలా రేపు జాగ్రత్తగా తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. పరీక్ష కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్ఓ లలితా దేవికి సూచించారు.పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్, ప్రధానోపాధ్యాయులు, సి.రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

## పదిమంది మావోల మృతి

ఖమ్మం,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

# రాజరాజేశ్వరి పేటలో ప్రత్యేక వైద్య బృందం

## డయేరాయి ప్రబలడంతో కలెక్టర్ చర్యలు

విజయవాడ,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

విజయవాడలోని రాజరాజేశ్వరిపేటలో ప్రబలుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం 41 మందికి చికిత్స అందిస్తున్నామని, అందరి పరిస్థితి నిలకడగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో ఇప్పటి వరకు 22 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులతో ఆర్‌ఆర్ పేటలో వైద్య శిబిరంను ఏర్పాటు- చేశామని తెలిపారు. ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని ప్రకటించారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. ప్రత్యేక బృందాలు ఆర్‌ఆర్ పేటలో ప్రతి ఇంటినీ పర్యవేక్షిస్తున్నాయన్నారు.

# తురకపాలెంపై అధ్యయన బృందం ఏర్పాటు

గుంటూరు,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

గుంటూరు జిల్లా తురకపాలెంలో మరణాలకు కారణం తెలుసుకునేందుకు ప్రభుత్వం మరణ అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేసిందని డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత మరణాలకు కారణం తెలుస్తుందన్నారు. ఆర్‌ఎంపీ వైద్యుడు అధిక మోతాదులో యాంటీ-బయాటిక్స్ ఇవ్వకూడదని, అందుకే అతని క్లినిక్ సీజ్ చేశామని తెలిపారు. గ్రామంలో తాగునీరు సురక్షితమని నివేదికలు వచ్చాయని, గతవారం రోజుల్లో జీజీహెచ్ ల్యాబ్‌లో చేసిన బ్లడ్ కల్చర్ పరీక్షల్లో మెలాయాయిడోసిన్ బయటపడలేదని చెప్పారు. ఈ నమూనాలను మరోసారి ఎయిమ్స్‌కు పంపుతామన్నారు.

# పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపం

**తాలింపు లేని చారు. గుడ్ల పులుసు**

**చాలీచాలని అన్నం,**

**నిర్వహకులు ముందుగానే అన్నం దాచుకుంటున్న వైనం,**

**రోజు ఇలానే ఉంటుంది ఇందులో కొత్త ఏముంది అంటున్న హెచ్ఎం.**


చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి





ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుంటే ఉపాధ్యాయుల నిర్లక్ష్యం నిర్వాహకుల స్వార్థం వెరసి విద్యార్థులకు శాపంగా మారింది. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని గుంటి కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం మధ్యాహ్నం విలేకరుల బృందం సందర్శించింది. విద్యార్థులకు వండిన అన్నం విద్యార్థులకు పెట్టకుండానే నిర్వాహకులు ప్లాస్టిక్ బకెట్లో అన్నాన్ని తీసి దాస్తున్న సంఘటన విలేకరుల కంటబడింది. దీంతో మధ్యాహ్నం భోజనం నిర్వాహనను పరిశీలించగా పాఠశాలకు 24 మంది విద్యార్థులు హాజరు కాగా నిర్వాహకులు అన్నం వండి తాలింపు పెట్టని నీళ్ల చారు, కోడి గుడ్లను పులుసు పెట్టి వడ్డించేందుకు సిద్ధం చేశారు. మెనూ ఏమిటి అని అడిగితే చారు, గుడ్ల కూర పెడుతున్నామని నిర్వాహకులు చెప్పారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం గురువారం రాగి జావా, సాంబారు కోడిగుడ్ల కూర, అన్నం పెట్టాల్సి ఉంది. అయితే ప్రధాన ఉపాధ్యాయుడు పోతురాజును పిలిచి చారు తాలింపు పెట్టలేదు కదా అంటే రోజు ఇలానే ఉంటుంది ఇందులో వింత ఏముంది అని ప్రధాన ఉపాధ్యాయులు అనడం గమనార్హం. గుడ్ల కూర సాంబారు పెట్టాలి కదా అంటే సమాధానం చెప్పలేదు. కంచాలలో గుడ్ల కూర వేయగా గుడ్లు ఉడకబెట్టినట్లు కనిపిస్తూ గుడ్లు ఉడకబెట్టి చారులో వేసి తీసినట్లు దర్శనమిస్తున్నాయి. ఎటువంటి ఉల్లిపాయలు , టమాట ముక్కలు సైతం కనిపించలేదు. చింతపండు పిసికి అందులో పచ్చిమిర్చి ముక్కలు వేసి ఉడకబెట్టినట్లు కనిపిస్తుందే కానీ ఎటువంటి తాలింపు పెట్టిన దాఖలు లేవు. ఏంటి మిరపకాయలు కరివేపాకు సైతం కనిపించలేదు. తాలింపు ఎందుకు పెట్టలేదని నిర్వాహకులను అడిగితే తొందర వల్ల అలా పెట్టవలసి వచ్చింది గుడ్లలో ఉన్న పులుసుతో సరిపోతుంది కదా అని చెప్పడం చూస్తుంటే మధ్యాహ్నం భోజనం ఎంత నాణ్యతతో పెడుతున్నారో




ఇచ్చే అర్థమవుతుంది. సాంబారు గుడ్ల కూర రోజే ఇలా ఉంటే బిర్యానీ చేసే రోజు బిరియాలని లో వేయాల్సిన సరుకులు వేస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థులకు కూరగాయలు వండి పెట్టేందుకు కూరగాయలు కొనుగోలుకు ప్రభుత్వం నెలనెలా సొమ్ము చెల్లిస్తూనే ఉంది. ప్రభుత్వం సొమ్ము చెల్లించినప్పటికీ వీరి కొనుగోలు చేయకుండా ఏదో మొక్కుబడిగా ఉండి ఉచితంగా అందిస్తున్నట్లు తయారు చేస్తున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. అసలు నూనె వాడుతున్నారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉపాధ్యాయులు ఎందుకు స్పందించడం లేదో చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో అధికారులకే తెలియాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షణ లోపించడంతో ఇలా జరుగుతుందని ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయమై మధ్యాహ్న భోజన పథకం పరిశీలన బాధ్యతలు తీసుకున్న మండల విద్యాశాఖ అధికారి 2 బి వి రమణ ను ఫోనులో సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని

**ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి**

**రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి




. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశాని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధ శాఖలు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆహార భద్రత చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. హక్కుదారులకు ఎలాంటి భంగం కలగకుండా న్యాయం చేకూర్చే విధంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు చౌక ధర దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం తూనికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ఫిర్యాదుల పట్టిక, అధికారుల ఫోన్ నెంబర్లను, పనిచేసే వేళలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ప్రదర్శించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడీలలో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోజువారి మెనూ పట్టికను ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు.విద్యా, నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.పౌష్టిక ఆహార తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, పౌష్టిక ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేపట్టాలని చైర్మన్ సూచించారు.ప్రతి అధికారి అంకిత భావంతో పనిచేసే ఆహార భద్రతను పకడ్బద్దిగా నిర్వహించాలని ఆయన సూచించారు.బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఆహార భద్రత చట్టంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అంగన్వాడీలలో మాతా శిశువులకు పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషన్ చైర్మన్ తెలిపారు.చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకొని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అక్షరాస్య తోనే తోనే అన్ని రకాల అభివృద్ధి

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర వాలంటరీల టీచర్లకు శిక్షణ కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి





నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చినప్పుడే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదగడంతో పాటు దేశ అభివృద్ధి చెందని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు.కొవ్వూరు ఎంజీఎం హెూమ్ ఎనిమిదవ సచివాలయంలో గురువారం ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యులనుఅక్షరాస్యులుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ప్రతి ఒక్కరు చదువుకోవడం వల్ల ఆర్థిక అభివృద్ధి దేశ అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ జెవివిఎన్ భవాని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఆర్ పి లు వాలంటరీలు ట్రైనర్స్ రిటర్న్ హెడ్ మాస్టర్ వి.టి విలన్స్ రాజు హాజరయ్యారు.

# నీలగిరివార్త

## సంపాదకీయం

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధి కారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్లుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహా ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూ పద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించు కోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్మపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారం లో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గిత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపుల పైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

## జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

**అమరావతి,సెప్టెంబర్11 నీలాగిరి వార్త ప్రతినిధి**

ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్–3 –స్నేహ హౌస్, బంజారాహిల్స్ – రోడ్ నెంబర్ – 2– సాగర్ సొసైటీ–, కాటేదాన్ – రాజేందర్ నగర్, ఖైరతాబాద్ – కమలాపురి కాలనీ – ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ – వెస్ట్ వింగ్ – విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ – విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు– చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ –టె–క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ –టె–ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి–టె–డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# మంత్రి లోకేశ్ చొరవ నేపాల్ నుంచి ప్రత్యేక విమానం

**అమరావతి,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయల్దేరారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు– చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది పయనమయ్యారు. కాఠ్మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖపట్నం విమానాశ్రయానికి, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనుంది. విశాఖకు 104 మంది, తిరుపతికి 40 మంది రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు– చేసింది.విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలికేందుకు కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు– చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు.

# చైనా సరిహద్దుల్లో చిక్కుకున్న తెలుగువారు

## మానస్ సరోవర్ యాత్రకు వెళ్లి ఇక్కట్లు

**విశాఖపట్నం,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

మానస సరోవరం యాత్రకు వెళ్లి 21 మంది తెలుగు ప్రజలు చైనా సరిహద్దులో చిక్కుకున్నారు. మానస సరోవరం యాత్ర ముగించుకున్న తర్వాత నేపాల్ మీదుగా భారత్‌లోకి రావాల్సి ఉంది. అయితే, నేపాల్ అల్లర్ల దృష్ట్యా టూర్ ఆపరేట్ యాత్రికులను చైనా సరిహద్దులోనే నిలిపివేశారు. దీంతో సొంతూళ్లకు చేర్చాలని వేడుకుంటూ వీడియో సందేశం పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. చైనా సరిహద్దులో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాత్రకు ఏపీ నుంచి 21 మంది వెళ్లగా వారిలో 8 మంది విశాఖ వాసులు కాగా, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన 13 మంది ఉన్నట్టు– సమాచారం.

# రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద లొంగిపోయిన మిథున్

**రాజమండ్రి,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓట– హక్కు వినియోగించుకునేందుకు విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఆరు రోజుల మధ్యంతర బెయిల్ గడువు పూర్తి కావడంతో సెంటర్ జైల్లో సరెండర్ అయ్యారు మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లోకి వెళ్లి సరెండర్ అయ్యారు..సంచలనంగా మారిన ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. ఇప్పటికే 47 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. ఇక, ఏసీబీ ఇచ్చిన రిమాండ్ గడువు కూడా శుక్రవారంతో ముగియనున్నది. ఈ నేపథ్యంలో రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో మిథున్‌రెడ్డిని హాజరుపర్చనున్నారు పోలీసులు.. దీని కోసం ఉదయం ఏడు గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ ఎస్కార్ట్ తో రోడ్డు మార్గం ద్వారా విజయవాడకు తీసుకెళ్లనున్నారు పోలీసులు.. కాగా, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు తెలిపింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అయితే సెప్టెంబర్ 9న జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసుందుకు బెయిల్ ఇవ్వాలంటూ ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. ఏసీబీ కోర్టు ఐదు రోజులు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# కాకినాడ మత్స్యకారులకు విముక్తి

## శ్రీలంక జైలు నుంచి నలుగురు విడుదల

**కాకినాడ,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు విడుదలయ్యారు. ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాధపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. శ్రీలంకలోని భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు దిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరఫున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు.

# ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి

## యాజమాన్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆందోళన

**హనుమకొండ,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

హనుమకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న పోలేపల్లి జయంతి వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అకస్మాత్తుగా విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే, విద్యార్థి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు– వైద్యులు తెలిపారు. తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాల ముందు పలువురు ఆందోళనకు దిగారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆస్తికోసం కన్నతల్లిని కడతేర్చిన కూతురు

## జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఘటన

**జనగామ,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

## బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్ వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు

**హైదరాబాద్,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు–, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు–న్నట్లు– వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

## విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ– పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు– కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ–వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు– ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్–హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

# హైదర్‌గూడ్ ఇఫ్ఫ్ గార్డెన్ స్వాధీనం

**హైదరాబాద్,సెప్టెంబర్11నీలాగిరి వార్త ప్రతినిధి**

హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు– గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీ–వల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ– నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య షుగర్ బిపి శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని 13 గ్రామపంచాయతీలలో ప్రతిరోజు ఒక గ్రామపంచాయతీలో ఉచితంగా కంటి బీపీ షుగర్ పరీక్ష శిబిరాలను నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ ఇడం రాములు అన్నారు. గురువారం దేవరకొండ మండలంలోని శక్రు తండాలో ఉచిత వైద్య కంటి బీపీ షుగర్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 55 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి 15 మంది శాస్త్ర చికిత్స కు గుర్తించినట్లు తెలిపారు. వీరికి ఉచితంగా వచ్చే బుధవారం కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ హెల్త్ క్యాంపు చైర్మన్ ఎం జె ఎఫ్ డాక్టర్ పి జే శ్యామ్సన్ ,లయన్ మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, బిసి ఎం జె ఎఫ్ లయన్ పగిడిమర్రి రఘురాములు, సామాజిక కార్యకర్త మునిని అంజన్, గ్రామ మాజీ సర్పంచ్ రామావత్ సిత్యా నాయక్, ఆప్తమాలిస్టు హరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ నగర్లో దోపిడి దొంగను పట్టుకున్న పోలీసులు

## పట్టణంలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి దేవరకొండ ఏఎస్పి పీ. మౌనిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వారి యొక్క నివాస గృహాలలో కాలనీలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దేవరకొండ ఏఎస్పి మౌనిక అన్నారు. దేవరకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దేవరకొండ ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో ఏప్రిల్ 22న రాపోతు రమేష్ ఇంట్లో 2.2 తులాల బంగారం ఆరు లక్షల నగదు దొంగిలించిన దొంగను గురువారం నాడు ఉదయం ఎనిమిది గంటల సమయంలో దేవరకొండ పోలీసులు పట్టుకున్నారని ఆమె తెలిపారు. ఇట్టి దొంగతనంలో నిందితుడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కి చెందినపిట్ల గంగాధర్ (30) 2011 నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో దొంగ దానం చేస్తూ సుమారు 100 కేసులకు పైన ఉన్నాయని పోలీసు వారు తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీన రాపోతు రమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో వారి ఇంట్లో 6 లక్షల రూపాయల నగదు, 2.2 బంగారాన్ని దొంగిలించి అందులోని రెండు లక్షల 50 వేల రూపాయల నగదును పట్టణంలోని ఖిల్లా పార్క్ ప్రాంతంలో దాచి ఉంచగా ఆ నగదు కొరకు ఈ నెల 11వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుని పట్టుకోగా ఆ నిందితుడు తానే దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో బాధితుడు ఫిర్యాదు మేరకు గత ఐదు నెలలుగా ఈ కేసు విషయంలో దేవరకొండ సీఐ వెంకటరెడ్డి ఎస్సైలు నారాయణరెడ్డి, మౌనిక సతీష్అంజయ్య సింహాద్రి ఎస్కే చాంద్ పాషా లుఒక టీముగా ఏర్పడి ఈ కేసును చేదించినట్లు ఎస్పి పీ.మౌనిక తెలిపారు. ఈ కేసును ఎంతో చక్కగా చేదించిన సీఐఎస్సై కానిస్టేబుల్ అభినందించారు. అంతేకాకుండా పట్టణంలోని ప్రజలు శాంతిభద్రతల దృష్ట్యా ప్రతి ఒక్కరు వారు నివసించే గృహాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవే వారి ఇంటికి మూడో నిఘానేత్రంగా పనిచేస్తాయి అంటూ ఏఎస్పీ తెలిపారు.




# జాతీయ మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా భోగరాజు సత్యనారాయణ

**దేవరకొండనీ నీలగిరి వార్త**




సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం జాయింట్ సెక్రటరీ భోగరాజు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 వ సంవత్సరం నుండి జాతీయ మానవ హక్కుల సంఘం లో జిల్లా స్థాయి నుండి పనిచేస్తూ ప్రస్తుతం జాతీయ స్థాయి కార్యదర్శి గా నల్గొండ జిల్లా డిండి (గుండ్లపల్లి) మండలం టి. గౌరారం గ్రామానికి చెందిన భోగరాజు సత్యనారాయణ ను నియమిస్తూ జాతీయస్థాయి ప్రెసిడెంట్ డాక్టర్ కె ఎస్ జ్యోతిశ్వర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారని వారు తెలిపారు.మానవ హక్కులు ప్రాథమిక మానవ అవసరాలను ప్రతిబింబించే విధంగా అవి ప్రాథమిక ప్రమాణాలను ఏర్పటు చేస్తాయని, అవి లేకుండా ప్రజలు గౌరవంగా జీవించలేరు అని మానవ హక్కులు సమానత్వం, గౌరవం, గౌరవం, స్వేచ్ఛ న్యాయం గురించి. వివక్షత నుండి స్వేచ్ఛ, జీవించే హక్కు, వాక్ స్వేచ్ఛ, వివాహం కుటుంబ హక్కు విద్య హక్కు మానవ హక్కులు అందరికీ సమానంగా, విశ్వవ్యాప్తంగా ఎప్పటికీ ఉంటాయి అని మానవ హక్కులు సార్వత్రికమైనవి, అందరికీ ఒకే విధంగా ఉంటాయని వారు తెలిపారు.

# ఆక్రమంగా తరలిస్తున్నపిడిఎస్ బియ్యం పట్టివేత

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 11**

విశ్వాసనియ సమాచారం మేరకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని బుధవారం రాత్రిమహమ్మదాపురం గ్రామంలో పట్టుకున్నామని ఎస్సై కె. లింగారెడ్డి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ అందజేసే సుమారు 2క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న టాటాగూడ్స్ వా హనాన్ని స్వాధీనం చేసుకొని బొడ్డుపల్లి స్వామి పై కేసు నమోదుచేసిదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# వీర తెలంగాణ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

## సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

## మిర్యాలగూడలో జరిగిన వారోత్సవాల్లో తమ్మినేని

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 11**

నాది వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సిపిఎం అగ్రనేతులను పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలితారు.. అంబేద్కర్ జగ్జీవన్ రావ్ విగ్రహాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాలని చెప్పారు. ఎంతోమంది ముస్లిం నాయకులు నాయకత్వం వహించి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. నాడు పీడత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు. దేశ స్వతంత్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని ముస్లిం హిందువుల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండనే భవిష్యత్తు ప్రత్యామ్యామని తెలిపారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందని తెలిపారు.



ప్రపంచ దేశాలన్నీ ఎర్రజెండా వైపు చూస్తున్నాయని, భవిష్యత్తు ఎర్రజెండాకే ఉంటుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయితో పోరాటం స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. నాది అమరవీరుల వారసులుగా భవిష్యత్తు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ నెల 17న నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నల్గొండ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు వనం నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, గోవర్ధన, అరుణ, పులమ్మ,బాలాజీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ఐక్య ఉద్యమాలు చేయాలి

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాదులు

## తెలంగాణ అమరుల చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకే వారోత్సవాలు

## పేటలో ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట**

దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం స్థానిక కామ్రేడ్ ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం 4వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా మతోన్మాద బిజెపి ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సిపిఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పదిలక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బిజెపి



ఆర్ఎస్ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం అవస్తలు పడుతున్నారని దీనికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి సరిపడా యూరియా ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు చేసేందుకు కమ్యూనిస్టులు కలసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు చామల అశోక్ తల్లిదండ్రులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చామల లచ్చయ్య, విజయలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడంతో పాటు సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య చేతులమీదుగా సిపిఐ జెండాను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లంల యాదగిరి, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ఖమ్మం పార్టీ అంతయ్య, సీనియర్ పాతికేయులు దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్, సిపిఎం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పార్టీ రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జి రాజారామ్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ధరావత్ శివరాం, ప్రముఖ న్యాయవాదులు తలమల హస్సేన్, పెండ్ర కృష్ణ, గాలి కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, పొదిలి వెంకటమ్మ, చామల దమయంతి, వాడపల్లి వెంకన్న, ఐతరాజు లింగయ్య రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో త్వరలో బీసీల కొత్త పార్టీ రాబోతుంది

## బీసీ విద్యార్థి సంఘరాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్

**మునగాల ప్రతినిధి**
**నీలగిరివార్త: సెప్టెంబర్ 11**



మునగాల:బీసీలకు కూడా రాజకీయ పార్టీ ఉండాల్సిందే, తెలంగాణలో త్వరలోనే బీసీ రాజకీయ పార్టీ ఉద్భవిస్తుంది అని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ,గత 79 ఏళ్లుగా బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోము...బీసీలపై అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యం ఇకపై చెల్లదు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని బీసీల సత్తా ఏంటో చూపిస్తాం...ఆధిపత్య కులాల కింద ఇంకా రాజకీయ బానిసలుగా ఉండడానికి బీసీలు సిద్ధంగా లేరు బీసీల ఐక్యతను చాటుతూరాజ్యాధికార సాధన కోసంఅడుగులు వేస్తాం...ఇన్నేళ్ల అగ్రవర్ణ అధికార అహంకారాన్ని బద్దలు కొట్టడం ఖాయం...బీసీల చైతన్యమయ్యారు,తమ శక్తి సామర్థ్యాలు ఏమిటో చూపడానికి సంసుద్ధమవుతున్నారు...మేమెంతో మాకంత రాజకీయ వాటా దక్కాల్సిందే...ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటి నుండి మరో లెక్క...ఇక తాడో పేడో తేల్చుకోవడానికి బీసీలు రణరంగంలో దూకుతున్నాం...దానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే అన్ని అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు సమాధానం చెబుతాయి...అడుక్కునే రోజులు పోయాయి...మాది మేము గుంజుకొనే రోజులు వచ్చాయి...తెలంగాణలో ఇక బీసీల తడాఖా ఏమిటో చూపిస్తాం... వాడెవడు వీడెవడు తెలంగాణకి అడ్డు ఎవడు అనే నినాదంతో తెలంగాణ ఎలా సాధించుకున్నామో. వాడెవడు వీడెవడు బీసీల రిజర్వేషన్లకు హక్కులకు అడ్డు ఎవడు అనే నినాదంతో పని చేస్తాం ఇది మా ఆఖరి ఉద్యమం ఇదే మా బీసీల అంతిమ లక్ష్యం అని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ఒక పత్రిక ప్రకటన తెలిపారు.

# హలో బీసీ... చలో కామారెడ్డి

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు

## సెప్టెంబర్ 15న కామారెడ్డి బీసీ బహిరంగ సభను సక్సెస్ చేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు... బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు.

# రాష్ట్రస్థాయి జాతీయ సైన్స్ సెమినార్ 2025 ఎన్నికైన విద్యార్థిని

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా స్థాయి జాతీయ సైన్స్ సెమినార్ 2025 లో దేవరకొండ పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని షఫియా కౌసర్ రాష్ట్ర స్థాయి పోటీకి గురువారం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి అభినందించి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు రాణించాలని జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికై ఎంపిక విద్యార్థిని రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. మొదటినుండి మా పాఠశాలలో క్రీడలు సైన్సు రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ పిఈటి రజిత అభినందనలు తెలియజేశారు.



# ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

### వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి సెప్టెంబర్ 17 రోజున నరేంద్ర మోడీ పుట్టినరోజు ఉత్సవాల కొరకు సేవా పక్షం కార్యక్రమాల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ మోడీ పుట్టినరోజు ఉత్సవాలు 15 రోజులు పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్ర%శీ% మహేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ పుట్టినరోజు ఉత్సవాలు రక్తదాన శిబిరాలు చిత్రలేఖనం పోటీలు 2కే రన్ ప్రతి ఒక్కరం అమ్మ పేరు మీద మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవాలని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారత ప్రధాని భారత నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఘనంగా నిర్వహించు కోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షులు పట్టణ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం అవగాహన కార్యక్రమం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజపల్లి గ్రామంలో రైతు కూరగాయల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అగ్ని అస్త్రం బ్రహ్మాస్త్రం నీమాస్త్రం దశపర్ణిక కషాయం ఘన జీరామృతం ద్రవ జీవామృతం వంటి పోషక పదార్థాలు సేంద్రియ పురుగు మందుల తయారీ పద్ధతులపై వివరించారు ఆవు మూత్రం ఆవు పెడతో ఈ పదార్థాలను తయారు చేసి భూమి సారాన్ని పెంచుతూ ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి సాధ్యమవుతుందని నిపుణులు తెలిపారు రైతు శ్రీనివాస్ తన పొలంలో పసుపు పత్తి వరి పండ్లు కూరగాయలను పండిస్తూ ఆదర్శంగా వ్యవసాయం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం శిక్షణ సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు వ్యవసాయ అధికారి కవిత మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ విస్తరణ అధికారి రాజు ప్రకృతి వ్యవసాయ ప్రచారక కార్యకర్త శ్రీకాంత్ జమ్మికుంట రైతు శ్రీనివాస్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌తో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు





# తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.. పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే.. దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలియజేశారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు.అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్, రైల్వే లైన్‌ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్, %ు++జుచీజూ% నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడుతుందన్నారు. రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గిస్తుందని, ప్రయాణీకుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు.

అదేవిధంగా కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రయాణం, వాణిజ్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి, వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని పేర్కొన్నారు.ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం




జరిగిందన్నారు. ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి ఈ రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు.ఈ సమీక్ష సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల**




రాజీమార్గం రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షిదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఒక పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు..ఈ నెల13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నల్గొండలో ఈనెల 13 న మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమం

### అదనపు కలెక్టర్ రెవిన్యూ జె శ్రీనివాస్,

### లోకల్ బాడీస్, నారాయణ అమిత్

**నీలగిరి వార్త/ నల్గొండ/ సెప్టెంబర్ 11**

ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృశ్య నల్గొండ జిల్లా కలెక్టరేట్ నందు అదనపు కలెక్టర్ (రెవెన్యూ),అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంయుక్తంగా ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి, 13.09.2025 (శనివారం) నాడు ఉదయం గం 7.00 లకు మున్సిపల్ పార్క్, నల్గొండ లో జరగబోయే పప్స్ అడాప్షన్ కార్యక్రమం గురించి వివరించారు ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం జంతువుల పట్ల కరుణాభావాన్ని పెంపొందించడం, అలాగే పెంపుడు జంతువులను కొనుగోలు చేయకుండా అనాథ కుక్క పిల్లలను దత్తత తీసుకోవడం యొక్క ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సమస్త పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు హాజరై, తమ సహకారం అందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు



# జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ 11**




రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే... రాజమార్గం! సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏ స్ఐ కె.లింగారెడ్డి తెలిపారు. 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి మాట్లాడుతూక్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని,జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# మునగాల మండల కేంద్రంలో మండలఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘనసన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11**

మునగాల:ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మండల విద్యాశాఖ తరపున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు గౌరవ ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు,చే 20 మంది ఉపాధ్యాయులకు ఘనమైన సన్మానం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమమునకు ఉపాధ్యాయుల సంఘాల సహకారం అభినందనీయమని, సన్మాన గ్రహీతలు జిల్లాఉత్తమ ఉపాధ్యాయులు భరత్ బాబు , సైదయ్య గౌడ్,మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా, గెజిటెడ్ హెడ్మాస్టర్ దీపా దేవి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం వినోద, అన్నపూర్ణ, జ్యోతి, శ్రీలత, లక్ష్మి, మహేశ్వరి, నాగలక్ష్మి, వీరస్వామి, మధుబాబు.. ఉపేందర్, సైదులు, హరికృష్ణ, విద్యా భవాని, వాణి, గాయత్రి, స్వాతి, తదితరులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించారు



# పాఠశాల స్థాయిలో తెలుగు ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్11**

పాఠశాల స్థాయిలో తెలుగు భాష ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని ముష్టిపల్లి జిహెచ్ఎం శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో గురువారం నిర్వహించిన తెలుగు కాంప్లెక్స్ సమావేశాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్యార్థి జీవితం మాతృభాషతోనే ప్రారంభమవుతుందని, అట్టి భాషను సులభతరం చేసి విద్యార్థికి అందించే గురుతర బాధ్యత తెలుగు ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మాతృభాష కీలకమని కాంప్లెక్స్ స్థాయిలో చర్చించిన అంశాలు పాఠశాలలో అమలుపరిచి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి, గట్టుప్పల మండలాల పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులంతా పాల్గొనగా ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన తెలుగు ఉపాధ్యాయులు బి వెంకటేశం, నల్ల నరసింహ, నరసింహచార్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్పిలు దామోదరచారి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.




# జ్ఞాన సముపార్జన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,సెప్టెంబర్11 నీలాగిరి వార్త ప్రతినిధి**

మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించా లనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కోరుకున్న పనులు చేస్తున్నాం

## ఫ్లెక్సీలు కట్టాల్సింది ఎల్లంపల్లి నీరు లేకుంటే నీళ్లు లేవని కాళేశ్వరం నీళ్లు లేకుంటే అని కాదు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలో పలు కుల సంఘాలకు మంజూరు పత్రాలు అందజేసి పలు కమ్యూనిటీ నిర్మాణాలకు భూమి పూజ చేసిన విప్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కోరుకున్న పనులు చేస్తున్నాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం వేములవాడ పట్టణంలో 15 వార్డు లాలనగర్ బాలానగర్ తిప్పాపూర్ లో పలు కుల సంఘ భవనాల నిర్మాణనికి స్పెషల్ దేవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు బాలానగర్ లో నూతన ట్రాన్స్ఫార్మర్స్ ప్రారంభించి రెడ్డి కమ్యూనిటి హాల్ తో పాటు పలు కమ్యూనిటి హాల్ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందులో భాగంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి పలు కుల మహిళా సంఘం భవనాల నిర్మాణానికి నిధులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు..

**ఫ్లెక్సీలు కట్టాల్సింది ఎల్లంపల్లి నీరు లేకుంటే నీళ్లు లేవని కాళేశ్వరం నీళ్లు లేకుంటే అని కాదు**

కొందరు కాళేశ్వరం లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారని కానీ వాళ్ళు పెట్టాల్సింది ఎల్లంపల్లి ప్రాజెక్టు లేకుంటే నీరు లేవని ఫ్లెక్సీలు పెట్టాలన్నారు ఈ సంవత్సరం కాళేశ్వరం లోని మేడిగడ్డ వద్ద అసలు నీరే ఆపలేదని అన్నారం సుందిళ్ల వద్ద బొంగలు పడి చుక్క నీరు నిలవలేదని తెలిపారు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు సమగ్ర విచారణ జరిపి నీరు నిలిస్తే ప్రమాదమని రిపోర్ట్ ఇచ్చారని నీళ్లు ఆపడం వల్ల కింద గల 40 గ్రామాలకు ఇబ్బంది తలెత్తుతుందని అధికారులు తెలిపారని స్పష్టం చేశారు ప్రాజెక్టులో చుక్క నీరు ఆపకున్న కొందరు రాజకీయ పబ్బం పబ్బం గడుపు కునేదుకు రైతులను తప్పుదోవ పట్టించడానికి ఫ్లెక్సీలు కడుతున్నారని విమర్శించారు ఆనాడు వైస్ రాజశేఖర్ రెడ్డి కట్టిన ఎల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కట్టిన శ్రీరాం సాగర్ ప్రోజెక్ట ద్వారా నీళ్లు వస్తున్నాయని తెలిపారు కుంగిపోయిన మేడిగడ్డ ఇసుక దిబ్బలో కింది నుండి వెళ్తున్న అన్నారం సుందిళ్ల ఫోటోలను గ్రామాల్లో కట్టండి అని సూచించారు పిసి గోస్ కమిషన్ విచారణ చేపట్టి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి



జరిగిందని చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చించి సిబిఐ ఎంక్వైరీ వేస్తామని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలిపారు మిడ్ మానేరు ఎల్ఎండికి ఎల్లంపల్లి నుండి వరద కాలువకు ఎస్సారెస్పీ నుండి నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు

**వేములవాడ పట్టణంలో కుల సంఘాలకు ఇప్పటవరకు నిధులు ఎవ్వరు ఇవ్వలేదు**

వేములవాడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా కుల సంఘ భవనాలకు నిధులు ఎవ్వరు ఇవ్వలేదని విప్ అన్నారు ఎన్నికల ముందు మాటఇచ్చినట్లుగా పట్టణంలో 43 కుల సంఘ భవనాలకు 2 కోట్ల 58 లక్షల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు కుల సంఘాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం ద్వారా ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగం ఉంటుందన్నారు

# కేరళ అర్బన్ కాన్ క్లేవ్- 2025 సదస్సుకు నగర మేయర్

### - రెండు రోజుల పాటు కొచ్చి లో సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కేరళ అర్బన్ కాన్ క్లేవ్- 2025 సదస్సు లో పాల్గొనడానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గురువారం నగరం నుండి కేరళ( కొచ్చి) బయలుదేరి వెళ్లారు.

కేరళ అర్బన్ పాలసీ 2025-50 లో భాగం గా "ఆకాంక్షించే నగరాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలి సారి అర్బన్ కాన్ క్లేవ్ - 2025 పేరు తో ఈ నెల 12,13 తేదీలలో కేరళ రాష్ట్రం లోని కొచ్చి లోగల బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో నిర్వహించే సదస్సు లో మేయర్ పాల్గొని స్థిరమైన పట్టణ అభివృద్ధిలో వినూత్న అంతర్జాతీయ పద్ధతులను పాటించడం , నగరం లో చేపట్టి నిర్వహించిన కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని వివరించనున్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

యూరియా కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున్న సంఘటనలు రోజుకో మండలంలో ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నా సరిపడా యూరియా సరఫరా చేయడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫలమయ్యారు. తాజాగా గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి యూరియా కోసం క్యూ లైన్ లో నిలుచున్న రైతులు సరిపడా యూరియా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల- కామారెడ్డి రోడ్డుపై గంజి గేటుకు ఎదురుగా బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటలకు ప్రత్యేక అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో 200 బ్యాగుల యూరియా ఉండగా అంతకు రెట్టింపు మంది రైతులు యూరియా కోసం వచ్చి క్యూ లైన్ లో నిల్చున్నారు. దీంతో ఇక్కడున్న యూరియా ఎవరికి సరిపోదని గ్రహించిన అధికారులు మళ్లీ రేపు కూడా యూరియా లోడ్ వస్తుందని, ఇప్పుడున్న యూరియాతో పాటు రేపు వచ్చే యూరియాకు కూడా కలిపి టోకెన్లు ఇస్తామని రైతులను సర్ది చెప్పి టోకెన్లు ఇచ్చి పంపించి వేశారు. కాగా ఈ విషయమై మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ.. కామారెడ్డి మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు తరలి రావడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రైతులందరికి సరిపడా యూరియా అందజేస్తామన్నారు.



# పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర ఆలయాల హుండీ లెక్కింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**



పంచముఖి హనుమాన్ మందిరము మరియు ప్రసన్న వెంకటేశ్వర మందిరంలో బుధవారం రోజున హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో, చైర్మన్ మరియు డైరెక్టర్ల సమక్షంలో హుండీలు లెక్కించబడడం జరిగింది.

ఈ హుండీల ఆదాయం రూ. 41.977 రూపాయలు హుండీ ల ద్వారా వచ్చినవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు ధర్మకర్తలు మరియు ఆలయ పురోహితులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపాముల గ్రామవాసుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు"అందుకున్న రాజుల లక్ష్మీనారాయణ

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11**

మునగాల:మండలపరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన రాజుల లక్ష్మీనారాయణ (తెలుగు) మఠంపల్లి మండలం మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబుద్ధులను నేర్పిస్తూ , విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటం నేర్పిస్తూ ఉండటంతో గుర్తించిన జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం జరిగింది.బుధవారం రోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతులు మీదుగా రాజుల లక్ష్మీనారాయణ,కు ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందజేయడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డున అందుకోవటం పట్ల ఉపాధ్యాయులు, మిత్రులు, కుటుంబసభ్యులు విద్యార్థులు గ్రామప్రజలు అభినందించారు....



# సార్వా వరిలో సస్య రక్షణ చేపట్టాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రైతు కమతాలలో ప్రస్తుతం వేసిన సార్వా వరి రకాల పనితీరు, పంట ఎదుగుదల, దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయనీ, రైతులు కూడా సంతృప్తి వృక్తం చేస్తున్నారనీ, తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా. చల్లా వెంకట నరసింహారావు విలేకరులకు తెలిపారు.

కొవ్వూరు పట్టణ పరిసరాల ప్రాంత వరి పంట పరిశీలించారు.ఈసార్వాలో వరి సాగు చేస్తున్న రైతు కమతాలలో వివిధ రకాలైన ఎం టి యు 7029, ఎం టి యు 1318, పి ఎల్ ఏ 1100, విత్తనం కోసం వేసిన ఎంటియు 1121 మంచి ఫలితాలు ఇస్తున్నవని గురువారం సంయుక్త క్షేత్ర సందర్శనలో శాస్త్రవేత్త డా. నరసింహారావు తెలిపారు.నరసింహ రావు మాట్లాడుతూ, ప్రస్తుత సార్వా వరి పంట చీడ పీడలు లేకుండా ఆరోగ్యంగా ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ, పంటలు ముఖ్యంగా వరి సాధారణ స్థాయిలోనే రైతాంగం వేశారనీ, చీడ పీడలు ఎక్కువగా ఆశించలేదని తెలిపారు.ప్రస్తుతం వరిలో పిలక, అంకురం దశల్లో కాండం తొలిచే పురుగు తల్లి పురుగులు, గ్రుడ్ల సముదాయాలు కన్పిస్తున్నట్లు గమనించామని, నివారణకు, ఎకరాకు క్యార్బొఫ్యూరాన్ 3 జి గుళికలు 10 కిలోల చొప్పున వేయలి లేదా ఎసిఫెట్ 1.5 గ్రా. లేదా క్లోరన్ట్రనిలి ప్రోల్ 0.3 మి. లీ. లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2.0 గ్రా.లీటరు నీటికి కలిపి, పిచికారి చేయాలి. క్యార్బొఫ్యూరాన్ గుళికలను బురద పదునులో వేసి, తదుపరి పలుచగా నీరు పెట్టాలన్నారు. ఇటీవల వర్షాలకు మాగుడు తెగులు కన్పిస్తుందనీ, నివారణకు, హేక్సకొనాజోలు 2.0 మి లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.ఈక్షేత్ర ప్రదర్శనలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు, ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ తోపాటు కొవ్వూరు ఎ డి ఎ, సి హెచ్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి గంగాధర్ విఎఎలు, అభ్యుదయ రైతులు వంటిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ ను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు లిపిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో బిజెపి బృందం గురువారం సందర్శించి పేద ప్రజలకు అందుతున్న భోజనం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్నా క్యాంటీన్ కి భోజనం కోసం వచ్చిన యువత, వృద్ధులు, రోజువారి కూలీలతో మాట్లాడి భోజనం యొక్క నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో భోజనం యొక్క నాణ్యత చాలా బాగుందన్నారు. భోజనం పట్ల పేద ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ ఉద్దేశ్యంతో అయితే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారో అది 100 శాతం లక్ష్యానికి చేరుకుందని, రాష్ట్రంలో బిజెపి టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం పేద ప్రజలు కోరుకున్న మంచి పాలన అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునిసిపల్ కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, తాడిమళ్ళ విజయవాణి, తురగా విజయభాస్కరరావు, గోపిశెట్టి శివకృష్ణ, గోకవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### - పాడేరు నియోజక వర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి

**జి మాడుగుల/పాడేరు నీలగిరి ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు . జి. మాడుగుల వ్యవసాయ పరపతి సహకార సంఘం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ టీ త్రిమూర్తులు ప్రమాణ స్వీకారోత్సవం గురువారం వెలుగు ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి తో పాటు ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు- అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గిడ్డి ఈశ్వరి , వంపూరు గంగులయ్య లు మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాతలకు ఏటా రూ 20,000 అందిస్తామన్న మాటకు కట్టుబడి తొలివిడతగా రూ.7000 విడుదల చేశామన్నారు. పీఎం కిషన్ డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తే అదే రోజు రైతుల ఖాతాలో జామ అవుతుందా నీ అన్నారు.అదే రోజు రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తుందన్నారు. మరో రెండు విడతల్లో మిగిలిన డబ్బులను కూడా రైతులు ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, విత్తనాలు పంపిణీ చేస్తుందని ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధానాలను తీసుకొచ్చి అధిక ఉత్పత్తులను సాధించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు అధ్యక్షులుగా ఎన్నికైన పాలకవర్గాలు రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలతో చర్చించి తీర్చే విధంగా మన విధానాలు ఉండాలని చెప్పారు. రైతుల కోసం నిరంతరం పాటుపడేలా కోపరేటివ్ సంఘాలు పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం ఉపాధ్యక్షులు పోలపర్తి గోవిందరావు మాస్టారు గారు, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు బొర్ర విజయ రాణి గారు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు డప్పోడి వెంకట రమణ గారు, బుజ్జి టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 ఫలితాల్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు వేల మంది నిరుద్యోగులకు తీరని నష్టం

### - బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల హై కోర్టు గ్రూప్ 1 ఫలితాల్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు వేల మంది నిరుద్యోగులకు తీరని నష్టం కలిగించింది రాత్రనక పగలనక కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలనే తపన నీరుగారి పోయింది బేషరతుగా హైకోర్టు ఆదేశాలను పాటించి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మళ్ళీ నిర్వహించండి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పెద్ద లాయర్లతో సుప్రీంకోర్టుకు వెళ్తే విద్యార్థుల గొంతు కోసినోళ్ళు అవుతారు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పును ఒప్పుకోని పరీక్షను రద్దు చేయాలి గ్రూప్ 1 పోస్టుల్లో ఇంత అవినీతి జరిగిందంటే దాని వెనుక ఎవరున్నారో పూర్తి స్థాయిలో విచారణ జరిపి బయటపెట్టాలి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆటో కార్మికులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

## వాహన మిత్రను పెంచకుండా ప్రకటించి, ఎన్నికల హామీలను వదిలేసిన చంద్రబాబు వైఖరిని వ్యతిరేకిస్తున్నాం.

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని గురువారంఆటో కార్మికులు ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఫ్రీ బస్ స్త్రీ శక్తి పథకం వలన జీవనోపాధి కోల్పోతున్న ఆటో కార్మికులకు భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ప్రకారం ఆటో కార్మికులు అందరికీ జీవన భద్రత, జీవనోపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ పథకాలు తో కూడిన ఆటో సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధిక పెనాల్టీలను వేసే జీవో నంబర్ 21 ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాహన మిత్ర ద్వారా 30 వేల రూపాయలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు నాయకులు పి నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ అనంతపురం సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో నిర్వహించిన సభలో ఆటో కార్మికులందరికి దసరా పండుగ రోజున వాహన మిత్ర 15 వేల రూపాయిలు అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్త్రీ శక్తీ ఫ్రీ బస్సు వలన 80 శాతానికి పైగా ఆదాయం కోల్పోయిన ఆటో, టాటా మ్యాజిక్ వంటి డ్రైవర్లకు వాహన మిత్ర సహాయం పెంచాలన్న ఆటో మోటారు కార్మిక సంఘాల అభ్యర్థనను చంద్రబాబు పట్టించుకోలేదు అని ఆవేదన చెందారు. పైగా ఐదు ప్రధాన హామీలలో ఒకదానిని ప్రకటిస్తూ మిగిలిన హామీలను




విస్మరించడం చంద్రబాబు అతి తెలివికి నిదర్శనం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో స్నేహ ఆటో యూనియన్ అధ్యక్షులు తెగిరిపల్లి వెంకటేశ్వరరావు (రూత్ మేరీ), ఆదర్శ ఆటో యూనియన్ రాపాక శేఖర్, నేతాజీ ఆటో యూనియన్ వెలిచేటి సత్యనారాయణ లు మాట్లాడుతూ స్త్రీ శక్తి ఫ్రీ బస్సు పథకం వచ్చిన దగ్గరనుంచి రాష్ట్రంలో 15 లక్షల మందికి పైగా ఆటో కుటుంబాలు గడవడం కష్టం అయిపోతుందని అన్నారు. ఆటో కార్మికులను కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. ఆటో కార్మికులకు వాహన మిత్ర 30000 రూపాయలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రొంగల హరీష్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేసిన ఏ డి ఏ. బాలాజీ నాయక్

**మార్కాపురం సెప్టెంబర్ 11 నీలగిరి వార్త :ప్రతినిధి**

మార్కాపురం మండలంలోని సుధా ఏజెన్సీ షాపును తనిఖీలు నిర్వహించిన ఏడిఏ బాలాజీ నాయక్ ఈ తనిఖీలు పురుగు మందు షాపులను పరిశీలించి అక్కడున్న రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. మూడు పురుగుమందులను తీసుకొని ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఏమైనా నకిలీ మందులు గాని అమ్మితే తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ తనిఖీలు ఏ డి ఏ బాలాజీ నాయక్ తో పాటు టెక్నికల్ ఏవో ప్రసన్న రంగా లక్ష్మి గమార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి. తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిని జోష్ణ దేవి పాల్గొనడం జరిగింది.



# ఉపాధిహామీ శ్రామికుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యం - ఏపీడి శ్రీనివాస విశ్వనాధ్

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



సిబ్బంది సహకారంతో ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధిహామీ శ్రామికుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యంగా విధులు నిర్వహిస్తానని రంప చోడవరం డివిజన్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. గురువారం పాడేరులో కలెక్టర్ దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన డ్వామా ఏపీడీగా తూతిక శ్రీనివాస విశ్వనాధ్ భాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సర కాలంగా మారేడుమిల్లి ఎంపీడీఓగా సేవలందిస్తూ మండలాన్ని రాష్ట్రస్థాయిలో ప్రగతి పథంలో నిలిపిన శ్రీనివాస విశ్వనాధ్ 2007 గ్రూప్-1లో ఎంపీడీఓగా ఉద్యోగానికి ఎంపికై ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో ఎంపీడీఓగా వివిధ మండలాలలో సేవలో అందించి ప్రజా మన్ననలు పొందారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లాలలో డీపీఓగా, ప్రకాశం, బాపట్ల జిల్లాలలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విశేష సేవలు అందించి ప్రభుత్వం నుంచి పురస్కారం అందుకున్నారు. ప్రభుత్వం లక్షలాది మంది నిరుపేదలకు ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పేరును 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సూచించి ప్రశంసలు అందుకున్న శ్రీనివాస విశ్వనాధ్ డిప్యూటీ డైరెక్టర్ హెూదాలో పదోన్నతిపై డిడిఓ క్యాడరులో డ్వామా ఏపీడిగా రంపచోడవరం డివిజన్ కి ప్రభుత్వం నియమించింది.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసిన" పిఏఎఫ్ "లీడర్ " " కొత్తపల్లి విజయ్ కుమార్ "..?

ఎస్సీ కమిషన్ చైర్మన్ దృష్టికి " కురిచేడు" రెవిన్యూ పంచాయతీ..?

బాధితుడు మరియబాబు పక్షాన " ఎస్సీ కమిషన్ "

అండగా నిలుస్తున్న వైనం..?

ఘటనల్లోని " లంచగొండి రెవిన్యూ " అధికారుల చుట్టూ బిగిస్తున్న ఉచ్చు..?

ఎస్సీ అట్రాసిటీ కేసులో " మందకొండిగా " పురోగతి పై స్పెషల్ ఫోకస్ చేయనున్న " ఎస్సీ కమిషన్ "..?

**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : నీలగిరి వార్త**

గత కొంతకాలంగా ప్రకాశంజిల్లా కురిచేడు రెవిన్యూ శాఖలో కొందరు లంచగొండి అధికారులు ప్రదర్శించిన అత్యుత్సహంకు అతి త్వరలోనే సస్పెన్షన్ల వేటు పడనున్నట్లుగా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ గురువారం నాడు కురిచేడు లో నిర్వహించిన సదరు పాత్రికేయుల సమావేశంలో తెలపడం జరిగింది.ఈ నేపథ్యంలో భాగంగానే కురిచేడు గ్రామ నివాసి షెడ్యూల్ కులానికి చెందిన " కంభంపాటి మరియబాబు " కు జరిగిన అన్యాయంకు ఆది నుండి పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు " పులిగుజ్జు సురేష్ " ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " నేతృత్వంలో పక్క ప్రణాళికలతో చట్ట ప్రకారంగా బాధితునికి అండగా నిలుస్తూ గడిచిన ఆరునెలల్లో కురిచేడు రెవిన్యూ అధికారుల వద్దకు,కురిచేడు పోలీస్ స్టేషన్ అధికారుల వద్దకు,కనిగిరి ఆర్డిఓ వద్దకు, మార్కాపురం సబ్ కలెక్టర్ వద్దకు,ప్రకాశంజిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ వద్దకు క్రమంగా బాధితునికి జరిగిన అన్యాయం పై అలుపెరగని పోరాటం కొనసాగిస్తూనే వచ్చారు.ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విభాగంలో బాధితుడు మరియబాబుకు వ్యతిరేక వర్గానికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో బాధితునికి న్యాయం అందని ద్రాక్ష పండు వలె ఊరిస్తూనే వస్తుంది.దీంతో బాధితునికి అండగా నిప్పుకు గాలి తోడైనట్లుగా " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " జిల్లా అధ్యక్షులు " షేక్.మగ్బుల్ భాష " మరియు ఆయన టీం సభ్యులు జరిగిన యదార్థ సంఘటనకు పక్కా ఆధారాలతో సహా కొందరు రెవిన్యూ శాఖలో గల లంచగొండి అధికారులు ఆడుతున్న " గుమ్మడికాయల దొంగ ఆటల " వలె ప్రస్తుతం బాధితుని పక్షాన " హై కోర్టు " వద్దకు మరియు " లోకయుక్తా " మరియు " ఎస్సీ కమిషన్ " ముందుకు అతి త్వరలోనే దోషుల






వలె బందిలవడానికి సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తుంది.

ఈ నేపథ్యంలో భాగంగానే రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ " కొత్తపల్లి జవహర్ " ను పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.(అతి త్వరలో కురిచేడులో కొందరు రెవిన్యూ సస్పెన్షన్ వేటు అనే ప్రత్యేక శీర్షికతో వీక్షకుల ముందుకు మీ నీలగిరి వార్త వీక్షించేందుకు సిద్ధమా..?)

# ప్రమాద భరిత స్తంభాలను మారుస్తున్న విద్యుత్ సిబ్బంది

**చిడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలో ప్రమాదభరసంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సకాలంలో మార్చేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. చీడికాడ మండల విద్యుత్ ఉపకేంద్ర అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ వెంకట్రావు ఆదేశాల మేరకు, లైన్ ఇన్స్పెక్టర్ భూషణరావు, మండల లైన్మెన్ వరహాలు, జేఎల్ఎం కామేశ్వరరావు పర్యవేక్షణలో విద్యుత్ కాంట్రాక్టర్ శేషగిరిరావు అప్పలరాజు పురం గ్రామంలో బద్దరావు కొట్టు సమీపంలో ఒరిగి ఉన్న స్తంభాలను, శిథిలావస్థకు చేరిన స్తంభాలను మార్పు చేస్తున్నారు. గురువారం మండలంలో ఒకపక్క వర్షం కురుస్తున్న మరోపక్క విద్యుత్ సిబ్బంది స్తంభాలను మార్చారు. వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం కలగకుండా వర్షాలను సైతం లెక్కచేయకుండా స్తంభాలను మార్చి విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కాకుండా చేసిన విద్యుత్ సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు. వాతావరణ పరిస్థితులను సైతం పట్టించుకోకుండా వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు మండల విద్యుత్ ఏఈ తీసుకుంటున్న చర్యలపై పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హెూమం, బారి అన్న సమారాధన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో శ్రావణ బహుళ చవితి, సంకట హర చతుర్థి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. శ్రావణ బహుళ చతుర్థి రోజున వచ్చే మహా సంకట హర చతుర్థి చాలా విశేషమని ప్రధాన అర్చకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, భూమి విషయంగా ఇబ్బందులు, నష్ట ధన ప్రాప్తి కొరకు లక్ష్మీ గణపతి హెూమం .... గణపతి అధర్వశీర్షం గణపతి ఉపనిషత్ పారాయణ సంకల్పం. ఈ సంకల్పం చేసుకొని, ఇలా సమస్యలు ఉన్నాయి అనుకున్న వారు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి పారాయణం చేసుకోవాలి అని తెలియ జేశారు. వినాయక చవితికి ముందుగా వచ్చే సంకటహర చతుర్థినిమహా సంకటహర చతుర్థి అని అంటారని తెలియజేశారు.

ఉద్యోగం, భూ సమస్యలు, ఇల్లు కదుతుండగా ఆటంకాలు, మనం డబ్బులు ఇచ్చి తిరిగి రాకుండా ఉండడం నష్ట ద్రవ్యం కొరకు ఈ సంకల్పం చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం హెూమంలో పాల్గొన్న భక్తులకు పూసర్ల వెంకట వీరభద్ర స్వామి (నానాజీ) వారి కుటుంబ సభ్యుల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం ఈ.ఓ. అన్నప్రసాద వితరణ దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విగ్నేష్, మహేష్, పట్టణ ప్రముఖ వేద పండితులు శ్రీ ధవళ ప్రసాద్ శర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లయన్స క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు లయన్స క్లబ్ ఆధ్వర్యంలో ఆశ్రయ ఫౌండేషన్ క్యాన్సర్ కేర్ సెంటర్ నందు రోగులకు పళ్ళు డైపర్స్ పంపిణీ చేశారు. లయన్ కంఠ మణి రామ కిషోర్ కుమార్తె హరిత పుట్టినరోజు సందర్భంగా లయన్ గోలివెంకటరత్నం ఆధ్వర్యంలో పళ్ళు డైపర్స్ ఆశ్రయ ఫౌండేషన్ కి అందజేశారు. క్లబ్ అధ్యక్షులు పెనమక జయరాజు మాట్లాడుతూ నిరాశ నిస్పృహతో ఉన్న రోగులకు భుజం తట్టి మీకు అండగా మేము ఉన్నామని తెలియజేయుటకు ఇతరులకు సేవ చేయడమే లైన్స్ క్లబ్ సభ్యుల ధ్యేయ%శీ% అని తెలిపారు లైన్స్ క్లబ్ సభ్యులు పి లక్ష్మణరావు బూరుగుపల్లి వెంకటేశ్వరరావు మద్దిపాటి సత్యనారాయణ ఎండి హుస్సేన్, మన్యం బుల్లి బాబు యానమదల సుబ్రహ్మణ్యం, ఉప్పులూరి రామకృష్ణ పాల్గొన్నారు.




# తిరువూరు మోదకొండమ్మ ఆలయ హుండీ చోరీ.!!!

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని తురువోలు మోదకొండమ్మ ఆలయంలో హుండీ చోరీకి గురి అయింది. తురువోలు నుండి జీడిపల్లి కి వెళ్లే రహదారి మధ్యలో మోదకొండమ్మ ఆలయం కలదు. ఆలయాన్ని గ్రామానికి చెందిన బి దేముడు ప్రతినిత్యం పరిశుభ్రపరిచి పర్యవేక్షణగా కొనసాగుతున్నారు . అయితే బుధవారం సాయంత్రం మేధా విధంగా ఆలయాన్ని శుభ్రపరిచి దీపాన్ని పెట్టి ఇంటికి వెళ్ళిపోయారు. గురువారం మధ్యాహ్నం ఆలయం వద్ద శుభ్రపరిచేందుకు వెళ్లిన దేవుడుకు హుండి తలుపు తెరిచి ఉండడం చూసి గ్రామస్తులకు తెలిపారు. హుండీలో సుమారు 70 నుండి 80 వేల వరకు నగదు ఉంటుందని ఆలయ సంరక్షకుడు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# చైనా సరిహద్దుల్లో చిక్కుకున్న తెలుగువారు

## మానస్ సరోవర్ యాత్రకు వెళ్లి ఇక్కట్లు

**విశాఖపట్నం,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి**

మానస సరోవరం యాత్రకు వెళ్లి 21 మంది తెలుగు ప్రజలు చైనా సరిహద్దులో చిక్కుకున్నారు. మానస సరోవరం యాత్ర ముగించుకున్న తర్వాత నేపాల్ మీదుగా భారత్‌లోకి రావాల్సి ఉంది. అయితే, నేపాల్ అల్లర్ల దృష్ట్యా టూర్ ఆపరేట్ యాత్రీకులను చైనా సరిహద్దులోనే నిలిపివేశారు. దీంతో సొంతూళ్లకు చేర్చాలని వేడుకుంటూ వీడియో సందేశం పంపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని కోరుతున్నారు. చైనా సరిహద్దులో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాత్రకు ఏపీ నుంచి 21 మంది వెళ్లగా వారిలో 8 మంది విశాఖ వాసులు కాగా, విజయవాడ, తిరుపతి, హైదరాబాద్‌కు చెందిన 13 మంది ఉన్నట్టు- సమాచారం.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# లోకేష్ కృషితో స్వస్థలాలకు చేరిన నేపాల్ తెలుగు ప్రజలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్ నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు.అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు. రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు.బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు.కేంద్రం అండతో సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

తెలుగువారికి అండగా కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారు.నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడం జరిగిందని శాసనసభ్యులు తెలియజేశారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ఏపీ వి డబ్ల్యూ ఎస్ సి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు తాళ్లపూడి మండల సచివాలయ ఉద్యోగుల సంగం ఆధ్వర్యంలో తాళ్లపూడి మండల ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించాలని సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని ,నేషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని,ప్రస్తుతం అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ క్యాడర్ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్గా మార్పు చేయాలని అన్ని విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసి జిల్లాల వారిగా సీనియార్టీ జాబితా విడుదల చేయాలని ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారికి ఏ ఎస్ ఎస్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని,సచివాలయ ఉద్యోగులను స్టేషన్ సీనియార్టీ ఆధారంగా పారదంగా బల్దిరీలు జరిగే ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం విడుదల చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తూ ఎంపీడీవో కి రిప్రజెంటేషన్ ఇచ్చారు సార్ ఈ కార్యక్రమంలో సుమారు 25 మంది వరకు సచివాలయ ఉద్యోగస్తులు హాజరయ్యారు.



# టిటిడి సభ్యుడిగా టివిఎస్ మోటర్స్ అధినేత

## సుదర్శన్ వేణును నియమిస్తూ ఉత్తర్వులు

అమరావతి,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ప్రముఖ వ్యాపారవేత్త టీవీఎస్ మోటార్స్ అధినేత సుదర్శన్ వేణును టీటీడీ బోర్డు కొత్త సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో నియమితులైన ఓ సభ్యుడు బాధ్యతలు స్వీకరించకపోవడంతో ఖాళీగా ఉన్న స్థానాన్ని సుదర్శన్ వేణు నియామకంతో భర్తీ చేశారు. గతంలో 29 మందితో టీటీడీ పాలకమండలిని ఏర్పాటు చేసింది. అప్పట్లో పాలకమండలి సభ్యుడిగా ఎంపికైన జస్టిస్ హెచ్.ఎల్. దత్తు తన బాధ్యతలు స్వీకరించకపోవడంతో అప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగానే ఉంది. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న సభ్యుడి స్థానాన్ని భర్తీ చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. జస్టిస్ దత్తు స్థానంలో సుదర్శన్ వేణును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. టీటీడీ బోర్డు సభ్యుడిగా సుదర్శన్ వేణు నియామకంతో పాలకమండలి పూర్తి స్థాయిలో కొలువుదీరినట్లయ్యింది. త్వరలోనే సుదర్శన్ వేణు టీటీడీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు- తెలుస్తోంది.

# సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి

## కాకినాడలో రక్తదాన శిబిరం

కాకినాడ,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

సిపిఎం అగ్రనేత దివంగత సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సిపిఎం నగర కమిటీ- సభ్యులు దుంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కె. సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మన కాకినాడ వాసి కావడం గర్వకారణమన్నారు. సీతారాం ఏచూరి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన మార్క్సిస్టు నేత అని కొనియాడారు. కాకినాడ నగరం లో తోలుబొమ్మలాట కళాకారుల ఉత్సవం నిర్వహణలో, గాంధీభవన్ లో లైబ్రరీ నిర్మాణంలో ఆయన పాత్ర ఉందన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ ని కూడా ఆయనే ప్రారంభించారని తెలిపారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం కవిసమ్మేళనం , గురువారం రక్తదాన శిబిరం, శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్ లో కళాప్రదర్శనలు ఏర్పాటు- చేసామన్నారు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాలతో పాటు- సేవా సహాయ కార్యక్రమాల్లో కూడా సిపిఎం కార్యకర్తలు ముందుంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, సిహెచ్. సతీష్, సిహెచ్. రాజ్ కుమార్, సిహెచ్. రమణి, ఆర్. వెంకటలక్ష్మి, జి. భూలక్ష్మి, పి. సూర్య, సి. వెంకట్రావు, రామకృష్ణ లతో పాటు- పలువురు కార్మికులు రక్తదానం చేశారు.

# ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం

## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు

వాషింగ్టన్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్‌మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

బెంగలూరు,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు- తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు-, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు- కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవు తున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన వారంలో భాగంగా మొదటిరోజు తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు గురువారం నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరైనట్లు జిల్లా అధ్యక్షులు దుర్గారావు తెలిపారు. ఈ నిరసనలో భాగంగా కొవ్వూరు నాయకులు సలీం, జానీ, భాస్కర రెడ్డి తదితరులతో కలసి పి ఎం ఎం, గవర్నమెంట్ , బాలికల ఉన్నత పాఠశాల, బ్రిడ్జి పేట, మద్దూరు లంక, మద్దూరు, సీతంపేట పాఠశాలలను సందర్శించి నిరసనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న నాలుగు కరవు భత్యాలను విడుదల చేయాలన్నారు. 12వ ఈ ఆర్ సి కమీషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. వివిధ యాప్ లను తొలగించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేసారు. అస్సెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. నిరసన వారంలో రోజు వారీ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని, తద్వారా ఉపాధ్యాయ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు తోడ్పడాలని ఉపాధ్యాయులను కోరారు.




# హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

## దాడులను సమర్థించుకున్న నెతన్యాహు

టెల్ అవీవ్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

## కేసులో ముగిసిన విచారణ..

## తీర్పు రిజర్వ్ చేసినం సుప్రీం

న్యూఢిల్లీ,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# హైదర్‌గూడ్ ఇఫ్ గార్డెన్ స్వాధీనం

హైదరాబాద్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు– గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీ–వల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ– నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

## జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్

## మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్–1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్–1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు– బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు– దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ–లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు– ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు– లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

# ఆస్తికోసం కన్నతల్లిని కడతేర్చిన కూతురు

## జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఘటన

జనగామ,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

ములుగు,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

# అమెరికాలో మృతి చెందిన యువకుడి మృతదేహం రాక

ఒంగోలు,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

అమెరికాలో స్విమ్మింగ్ పూల్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన బాపట్ల జిల్లా మార్టూరు చౌదరి కాలనీకి చెందిన గ్రానైట్ వ్యాపారి పాటిబండ్ల వేణు బాబు కుమారుడు లోకేష్ (27) మృతదేహం గురువారం మార్టూరుకుచేరుకుంది. ఉన్నత చదువుల కోసం డల్లాస్ వెళ్లి అక్కడే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్న లోకేష్ అమెరికా కాలం మానప్రకారం గత గురువారం మృతి చెందిన సంగతి తెలిసిందే. అమెరికా ప్రభుత్వ లాంఛనాలు పూర్తి చేసుకొని లోకేష్ మృతదేహం గురువారం మార్టూరు చేరుకుంది. మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు రోధించిన తీరు చూపరులను కలచివేసింది.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

## -అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి-ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

న్యూఢిల్లీ,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు– కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది. కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు– రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్ట్‌లు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు– చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

# నేపాల్ ఆందోళనలతో ఖైదీల పరార్

## పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు

ఖాట్మండ్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

నేపాల్ లో జెన్–జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు– తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు– వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు– స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు– తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు– ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు–కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్–జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

బెంగలూరు,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు– తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు–, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పనికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు–కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తున్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

నిజామాబాద్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం దిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు– గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

# జూబ్లీహిల్స్ పోటీలో లేను దానం నాగేందర్ స్పష్టీకరణ

హైదరాబాద్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ– చేయనున్నట్లు– వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

హైదరాబాద్,సెప్టెంబర్11నీలగిరి వార్త ప్రతినిధి

మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

## విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు

## కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతా లకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ.ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ.ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

## -జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్-మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూని యన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్ రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూని వర్సిటీలను నడుపుతూ భావిత రాలను అంధకారంలోకి నెట్టివేస్తు న్నారు. ఉస్మానియా యూని వర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని



కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

# నగరంలో కుంభవృష్టి

## పలు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలో మరోసారి వర్షం దంచికొట్టింది. గురువారం నగరంలోని పలు చోట్ల కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్ ప్యాట్నీ , తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.నగరంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు.ఈ క్రమంలో.. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. హయత్‌నగర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వరద నీరు నిలవడంతో.. ఆటోనగర్, పెద్ద అంబర్ పేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.వనస్థలిపురంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్బీనగర్, నాగోల్, బీఎన్ రెడ్డి నగర్, కొత్తపేట, చైతన్యపురి, పంజాగుట్ట, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్‌లో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వర్షం కురిసింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్ నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్ కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

## అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

### సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

## భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

**మెదక్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నారు.

# మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**ములుగు,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.

# ఉగ్రలింక్‌తో ఉన్న వ్యక్తిపై దర్యాప్తు

**నిజామాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ఉగ్రలింకుల ఘటనలో దర్యాప్తు కొనసాగుతోంది. బుధవారం బోధన్‌లో ఓ యువకుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం దిల్లీకి తీసుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులతో యువకుడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో బాంబు దాడులకు కుట్ర పన్నుతున్న డానిష్ అనే ఉగ్రవాదిని దిల్లీ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. అతన్ని విచారిస్తున్న క్రమంలో బోధన్ యువకుడి పేరు బహిర్గత మైంది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక వీడియోకాల్ యాప్ ద్వారా నిందితులు తరచూ మాట్లాడుకుంటున్నట్లు- గుర్తించారు. మరింత లోతైన విచారణకు అతడిని ఢిల్లీ తరలించారు.

# జూబ్లీహిల్స్ పోటీలో లేను దానం నాగేందర్ స్పష్టీకరణ

**హైదరాబాద్,సెప్టెంబర్11 నీలగిరి వార్త ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ- చేయనున్నట్లు- వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.





# అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ జీవిత కల నెరవేరిందన్న విజయ్

అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# ఐశ్వర్య ఫోటోలు వాడడానికి లేదు

## - వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు

ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటోలు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసినట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది.

ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్‌ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వైబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఇతర ఎ÷-లాట్‌ఫార్మ్‌లను దిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీ-సులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్‌ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్‌ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ-, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటు-డు అభిషేక్ బచ్చన్ కూడా దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# రంగీలా రీ రిలీజ్‌ను ప్రకటించిన రామ్‌గోపాల్ వర్మ

బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 8 నాటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది.

# నువ్వు యాక్షన్ హీరో అవుతావ్

## కార్తికేయన్‌కు తలైవా ప్రశంసలు



శివకార్తికేయన్‌పై అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా చూసిన రజనీ చిత్రబృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ శివకార్తికేయన్ పోస్ట్ పెట్టారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమా బాగుంది. నీ నటన మరో స్థాయిలో ఉంది. అద్భుతంగా నటించావు. మదరాసి నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి' అంటూ తన ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో రజనీకాంత్ నన్ను ప్రశంసించారు. నా దైవం నుంచి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉందని శివకార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన అనంతరం కోలీవుడ్ సినీ ప్రముఖులు దీన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. దర్శకుడు శంకర్, లింగుస్వామి 'మదరాసి'పై రివ్యూ ఇచ్చారు.

మదరాసి కథేంటంటే...తమిళనాడులో తుపాకీ సంస్కృతిని అలవాటు- చేసి సొమ్ము చేసుకోవాలనేది ఒక సిండికేట్ పన్నాగం. విరాట్ (విద్యుత్ జమ్వాల్), చిరాగ్ (షబీర్ కల్లరక్కల్) అనే ఇద్దరు స్నేహితుల్ని రంగంలోకి దించి ట్రక్కులకొద్దీ ఆయుధాల్ని తరలిస్తుంది. అవన్నీ ఓ ఫ్యాక్టరీకి చేరుతుండగా ఎన్.ఐ.ఎ.కి తెలుస్తుంది. ప్రేమ్‌నాథ్ (బిజు మేనన్) నేతృత్వంలోని ఎన్.ఐ.ఎ. ఆపాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదు. దాంతో ఆయుధాలు నిల్వ ఉంచిన ఫ్యాక్టరీ మొత్తాన్ని పేల్చివేయాలనే ఒక ఆపరేషన్‌కి నడుం బిగిస్తుంది ఎన్.ఐ.ఎ. అయితే ఈ ఆపరేషన్ అంత సులభమైనదేమీ కాదు. ఒకరి ప్రాణాల్ని పణంగా పెట్టాల్సిందే. సరిగ్గా అదే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రఘురామ్ (శివకార్తికేయన్)ను ప్రేమ్‌నాథ్ కలుస్తాడు. ప్రాణాల్ని ఏమాత్రం లెక్కచేయని రఘురామ్‌ని ఈ ఆపరేషన్‌లోకి తీసుకురావాలని నిర్ణయిస్తాడు. మరి ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందా? అసలు రఘురామ్ ఎవరు? అతనికి ప్రాణాలంటే లెక్కలేనితనం ఎందుకు? మాలతి (రుక్మిణీ వసంత్)తో అతనికి ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరకెక్కించారు.

